# దశవిధ శిల్పవిద్యా విషయములు

శిల్పకళకి ఆద్యుడు విశ్వకర్మ. అద్భుతమయిన వ్యక్తిత్వం, కళాకౌశలం కలిగిన వ్యక్తి. విశ్వకర్మ రచించిన "అర్థ వేదము" లో దశవిధ శిల్పవిద్యా విషయములు చెప్పబడినవి అట

అవి ఏమిటో ఇప్పుడు చూద్దాము.

- **కృషి శాస్త్రము** - కర్షణోపయుక్తమగు లాంగలాది నిర్మాణము వివరించే శాస్త్రం. అంటే కర్షకులు - వారి పద్ధతులు , పాడీ పంటల సమృద్ధి మొదలగునవి వివరించే శాస్త్రం

- **జలశాస్త్రం** - భూగర్భ జల వినియోగ పద్ధతులు వివరించే శాస్త్రం

- **ఖని శాస్త్రం** - భూగర్భ శాస్త్రం

- **నౌకా శాస్త్రం** - జలయానానికి ఉపయోగపడు నౌకల నిర్మాణ శాస్త్రం

- **రథ శాస్త్రం** - దూర ప్రయాణములకు ఉపయోగపడు రథముల నిర్మాణ శాస్త్రం

- **విమాన శాస్త్రం** - అంతరిక్షయాన నిర్మాణ శాస్త్రం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- వాస్తు శాస్త్రము - గృహ, భవన, ప్రాసాద, కూప, తటాక నిర్మాణ శాస్త్రం

- ప్రాకార శాస్త్రం - నగర రక్షణార్థము దుర్గప్రాకారముల నిర్మాణ శాస్త్రం

- నగర రచనా శాస్త్రం - సకలజన నివాసయోగ్య స్థానములు, వీధులు, రాజవీధులు గల నగరములు రచించు ప్రణాళికా శాస్త్రం

- యంత్ర శాస్త్రం - సకల విధ యంత్ర నిర్మాణ పద్ధతుల శాస్త్రం

ఈ పై శాస్త్రాల గురించి మరిన్ని వివరాలు సేకరించి మీ ముందుకు తీసుకుని వస్తాను.

మీ వంశీ

**Keywords: yantra SAstram, nagara rachanA Sastram, vAstu SAstram, jalam, vimAnam, naukAyAnam, nauka**



PDF created with pdfFactory trial version www.pdffactory.com